www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



# ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన యశస్విని రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-ఫిబ్రవరి 22:**

మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు, వాహ నదారులు, వ్యాపారస్తులు చెప్పడంతో.. ఈ సమస్యపై తీవ్ర స్పందన వ్యక్తం చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి, ప్రత్యేక దృష్టిని ఈ ప్రాంతంపై సారించారు. ఆర్అండ్బి (రోడ్స్ అండ్ బ్రిడ్జెస్) శాఖ అ ధికారులతో సాంఘిక సహకారంతో మాట్లాడి, రాజీవ్ చౌరస్తాలో రింబుల్ స్ట్రిప్స్ (సడలించే ప్యాడ్స్) ను ఏ ర్పాటు చేయాలని నిర్ణయించారు.రింబుల్ స్ట్రిప్స్ చౌర స్తాలో వాహనాలు వేగంగా రాకపోవడానికి, దారి మర చిపోకుండా, ప్రమాదాలను నివారించడంలో అనేక ప్ర యోజనాలు కలిగిస్తాయని వారు భావించారు. ఈ నిర్ణయం ద్వారా స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది ప్రత్యేకంగా వాహనదారులు చౌరస్తాలో ఉన్న షాపు యజమానులు ఈ నిర్ణయంపై హర్షం వ్య క్తం చేశారు. ఈ చర్య వల్ల, వారు తమ వ్యాపారాలు, ప్రజల భద్రత పట్ల మరింత అవగాహన పెంచుకుంటా రని భావిస్తున్నారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న చర్యలు, చౌరస్తాలోని రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు, ప్రజల ప్రాణాలు కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు.







## పామాయిల్ రైతులకు ప్రభుత్వం అండ

- నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలి
- బీచుపల్లి ఆయిల్ మిల్‌ను అందుబాటులోకి తెస్తాం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

2లో..

# జాతకాల పేరిట నమ్మించి.. మోసగించి...



- విభూది బొట్టు పెట్టి.. బురిడి కొట్టి
- బాబా వేషధారణలో వచ్చి, నగలు, నగదు చోరీ
- ఉప్పెరగూడెంలో ఘటన

**(నేటి ఫోకస్‌న్యూస్/ప్రతినిధి సైదులు)-ఫిబ్రవరి 22:**

పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో బాగు చేస్తామని విభూది బొట్టు పెట్టి, బురిడి కొట్టిన ఘటన మండలంలో ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. బాబా వేషధారణ లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు, ఓ మహిళకు మత్తు మందు ఇచ్చి శుక్రవారం బంగారం, నగదు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు, కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉప్పెరగూడెం గ్రామానికి చెందిన గంగాదరి శోభ తన పిల్లలతో కలిసి గతకొంత కాలంగా తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది. శుక్రవారం ఆమె ఇంట్లో ఒంటరిగా సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బాబా వేషధారణలో జాతకం చెప్పుతామని వచ్చారు. మాయమాట లు చెప్పి, బొట్టు పెట్టి, విభూది ఆమె పై చల్ల డంతో సదరు మహిళ అపస్మారక స్థితికి వెళ్లిం ది. ఆమె ఒంటిపై ఉన్న మాటీలు, చెవి కమ్మల తో పాటు, ఇంట్లో నగదు దోచుకెళ్లినట్లు తెలిపా రు. శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# పామాయిల్ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





**-నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలి.**


**-బీచుపల్లి ఆయిల్ మిల్ ను అందుబాటులోకి తెస్తాం.**

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, లతో కలిసి సంకిరెడ్డిపల్లి దగ్గర ప్రి యూనిక్ సంస్థ నిర్మించనున్న ఆయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని కోరారు. దేశంలో అవసరమైన మేరకు వంటనూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి ఆయిల్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా వంట నూనెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేలు సబ్సిడీ ఇస్తున్నామని అలాగే అంతర పంటల సబ్సిడీ కింద 4200 సాయం చేస్తున్నట్లు చెప్పారు. కంపెనీవారు రైతులతో ఒప్పందం చేసుకొని పంట చేతికి వచ్చాక నేరుగా వారి కొనుగోలు చేస్తారని హామీ ఇచ్చారు. పామాయిల్ గెలలు మార్కెట్లో టన్నుకు 20,487 ధర ఉందని దానిని 25 వేలకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 15 నాటికి కంపెనీని అందుబాటులోకి తెస్తామని అలాగే బీచుపల్లి వద్ద ఉన్న వేరుశనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. సంకిరెడ్డిపల్లి తండావాసులకు ఎలాంటి పొల్యూషన్ ప్రభావం ఏర్పడినా వారికి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం తరఫున సిద్ధంగా ఉన్నామని అలాగే తండావాసులకే నాన్ టెక్నికల్ ఉద్యోగాలు ఇచ్చేందుకు ఖచ్చితంగా కృషి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని త్వరలో 10,000 ఎకరాలకు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరతను భర్తీ చేసి పెద్దమందడి మండలంలో వేరుశనగ పరిశోధన కేంద్రానికి అనుమతులు ఇవ్వాలని మంత్రికి సూచించారు. అంత కుముందు పెద్ద మందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సబ్ సెంటర్ భవన నిర్మాణానికి, మోజర్ల ఉద్యాన కళాశాల సమీపంలో 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పెబ్బేరులో 5.50 కోట్ల వ్యయంతో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన మరో వ్యవసాయ గోదాముకు, 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి 3 కోట్లతో కాలిపోయిన మార్కెట్ యార్డ్ గోదాం పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గోపాల్ పేట మండలం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని పోలికేపాడు శివారులో వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఘనపూర్ మార్కెట్ యార్డ్ కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పి రావుల గిరిధర్, ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మార్కెట్ చైర్మన్ లు శ్రీనివాస్ గౌడ్, వంశీధర్ రెడ్డి, ప్రశాంత్, గౌని కోదండరాంరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# 23న తెలంగాణ ప్రభుత్వ గురుకుల ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 22

తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతిలోప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రేపు అనగా తేదీ 23 ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం రోడ్డు లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఫార్మసీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటల లోపు చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. స్వప్న రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజీయే రాజమార్గం

## కేసుల సత్వర పరిష్కారమే

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ 22



లక్ష్యంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తోరూర్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ సరిత పేర్కొన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి 8న చేపట్టే జాతీయ లోక్ అదాలత్ పై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మట్ట సరిత మాట్లాడుతూ.. కక్షిదారులను ఒప్పించి సాధ్యమైనంత వరకు ఎక్కువ కేసు లను పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. రాజీయే రాజమార్గమని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు చరచూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కృష్ణ కిషోర్, సిఐలు గణేష్, రాజ్ కుమార్, ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం

## తొర్రూరు ఆర్టీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం.. అందజేత

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ 22

తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉదృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్నా, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే



వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి




ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు...



# వంట పాత్రలు వితరణ

### -మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్

మీర్ పేట్ (నేటి ఫోకస్ న్యూస్):



మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డు డివిజన్ పాష్ కాలనీలో అంగన్వాడీ కేంద్రంతో పాటు దీన్ దయాల్ నగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 16వ వార్డు తాజా మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ వంట పాత్రలు వితరణ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు సురక్షితమైన వంట పాత్రల్లో భోజనాలు వండి పెట్టేందుకు వంటలు చేసే నిర్వాహకులు అడిగిందే తడవుగా ఆయన తన సొంత నిధులతో వంట పాత్రను కొనుగోలు చేసి శనివారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు శశికళ, వింధ్య, అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయురాలు రూప ఆయాలు మంజుల పార్వతిలు ఆయనను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# యూరియా కొరత లేదు.. రైతులు అధైర్య పడొద్దు..

### వ్యవసాయ అధికారి భాస్కర్

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ 22



తొర్రూర్ మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని తొర్రూరు వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియాను అంది స్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని,రబీ సీజన్ లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగి ందన్నారు.ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని తెలిపారు.రైతులు యూరియా గురించి అధైర్య పడవదని తెలిపారు.

# రైతులకు సాగునీరు సరఫరా చేయాలి

## అధికారులతో ఫోన్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ 22

రైతులకు సాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ ఉన్నాతధికారులతో ఫోన్ లో మాట్లాడి సాగు నీరు సరఫరా చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన పని మరియు ఇది వారి జీవనోపాధి కోసం అవసరం అని చెప్పారు. వారి మాటల్లో, ఇది ఒక విస్తృత సమస్య కావడంతో



అధికారులు ప్రతిభతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రైతుల కోసం మనం అండగా నిలవాలని కోరారు.నీరు అందరికీ సమానంగా, క్రమంగా సమయాను కూలంగా చేరవలసిన అవసరం బాధ్యత అని అన్నారు. రైతులకు ఎదురయ్యే అనేక కష్టాలను తగ్గించడానికి, వారి పంటలను సంరక్షించడానికి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కృషి చేయాలని ఆశించారు.